సూర్య
18 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 4 మే 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 191
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ సప్తమి మ.12.25, పుష్యమి సా.5.44 వరకు, వర్జ్యం లేదు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.34 నుంచి 5.25 వరకు

## ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోని రెండోసారి విజయం



6 లో

ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. శనివారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ గెలుపొందింది. దీంతో 2004 తర్వాత వరుసగా అధికారంలోకి వచ్చిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు.

## జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యో గులకు శుభవార్త చెప్పింది. రాష్ట్ర ప్రణాళికా శాఖలో ఖాళీగా ఉన్న 175 యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్ రూపకల్పన, ప్రభుత్వ 4 కార్యక్రమాల సమన్వయం కోసం ఈ నియామకాలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టింది.

2 లో

### ఉగ్రవాదులు, వారి మద్దతుదారులపై

# కఠిన చర్యలు

- ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తాం
- దాడి వెనక ఉన్నవారికీ ఊహకందని రీతిలో శిక్ష షురూ
- అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ
- అనంతర పాత్రికేయ సమావేశంలో పహల్గాం దాడిపై మోడీ తీవ్ర వ్యాఖ్యలు



వివరాలు-6లో

ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు.

### అమరావతి సభ విజయవంతమైనందుకు

# ప్రజలు సంతోషించారు

- గత పాలకులు అమరావతిని భ్రమరావతి అని ఎద్దేవా చేశారు
- ప్రధాన మంత్రే స్వయంగా ముఖ్యమంత్రి పనితనానికి కితాబిచ్చారు
- రాబోయే కాలంలో ఏఐ, ఐటీ, క్వాంటం కంప్యూటింగ్‌లకు కేరాఫ్‌గా అమరావతి
- ప్రపంచంలో అమరావతి నెంబర్ వన్ సిటీగా అవతరించనుంది



2 లో

అమరావతి పునః ప్రారంభ సభ చాలా గొప్పగా విజయవంతం అయ్యిందని అందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంతోషించారని సమాచార పౌరసంబంధాలు, గృహహ నిర్మాణ శాఖ ల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. బందరు రోడ్డులో గల మంత్రి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిని దేవతల రాజధాని అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెప్పారన్నారు. దేవతలు సంచరించే చోట రాక్షసులు కూడా ఉండటం సహజమన్నారు. 5 కోట్ల మంది తెలుగువారు మద్దతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉందని మంత్రి తెలిపారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ప్రతి పంటకు మద్దతు

# ధర కల్పిస్తున్నాం

- బెంగళూరులో ఫుల్ టైమ్, తాడేపల్లి ప్యాలెస్‌లో పార్ట్ టైమ్ ఉండే జగన్‌కు రాష్ట్రం గురించి ఏమి తెలుసు?
- మార్క్‌ఫెడ్ ద్వారా, ఇతర శాఖల ద్వారా కొనుగోలు చేస్తున్నాం
- మంత్రి అచ్చెన్నాయుడు




2 లో

ఐదేళ్ళ వైసీపీ పాలనలో పండించిన పంటలకు మద్దతు ధర కల్పించకుండా వారి కష్టం నుంచి కూడా కమీషన్లు తీసుకున్న నీచ చరిత్ర వైసీపీ నేతలదని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. మట్టిని దైవంగా, పైరుని ప్రాణంగా భావించే రైతన్న గత ఐదేళ్ళలో వైసీపీ నేతల చర్యలతో ఒక్క రోజు కూడా సంతోషంగా ఉన్న దాఖలాలు లేవన్నారు.

### రాజధాని నిర్మాణ

## పనులు వేగవంతం



2 లో

నెల రోజుల నుంచి ప్రధాని మోది పర్యటన విజయవంతం చేయడానికి కృషి చేసిన అధికారులు, మంత్రులు ఆ పర్యటన పూర్తయిన మరునాడే అమరావతి పనుల ప్రారంభానికి సిద్ధం అయ్యారు. ప్రధాని చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడం తో పనులను మరింత వేగవంతం చేయాలనే భావనకు ప్రభుత్వం వచ్చింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు లు డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో చర్చలు జరిపారు.

### ఏపీలో ట్రాన్స్ మీడియా

# ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ

- ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ
- భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్ మీడియా ఎంటర్టైన్‌మెంట్ సిటీ ఏపీకి రావడంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్
- క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్న టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట

భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని ఏర్పాటు చేయడానికి ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్-2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా తమ సహకారాన్ని ప్రకటించినట్లు దుర్గేష్ పేర్కొన్నారు.



2 లో

## అంతా ఇంతే!




అమరావతి భూముల మీద ఉన్న దృష్టి రైతుల పంటల మీద పెడితే బాగుండు

### భారత్ ఆంక్షలతో

## పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి



6 లో

- పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్‌లో భయాందోళనలు
- పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చౌకబారు ప్రకటనలపై సర్వత్రా ఆగ్రహం

జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ.. పర్యాటకులపై పిరికిపందా చర్యలతో పాకిస్తాన్పై దాడి చేస్తోంది భారత్.

### సనాతన ధర్మాన్ని

# కాపాడుతున్న మోడీ

- మన యోగ ప్రపంచవ్యాప్తం చేసిన ప్రధాని
- వచ్చేనెల 21వ తేదీన యోగ డేకు ఏపీకి రానున్న ప్రధాని మోడీ
- హిందూ సంస్కృతికి పెద్దపీట వేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- మన సంస్కృతిని పెంపొందిస్తూ దేశ గౌరవాన్ని కాపాడుతున్న మోడీ

భారత ప్రధాని సనాతన ధర్మాన్ని పెంపొందిస్తూ హిందూ సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేస్తున్నారని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు గనుల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు.

వివరాలు-3లో



### అప్పుడు మట్టి

# ఇప్పుడు సున్నం



- ప్రధాని పర్యటనపై షర్మిల విమర్శలు
- విభజన చట్టం బాధ్యతలను ప్రధాని విస్మరించారు
- నూతన రాజధాని నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన కేంద్రం చేయాల్సిందే
- మోడీని నమ్మి మరోసారి మోసపోవద్దని చంద్రబాబుకు సూచన

వివరాలు-2లో

## మద్యం కుంభకోణంలో మరో సీనియర్ ఐఏఎస్ అధికారి?

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ మద్యం కుంభకోణంలో మరో ఐఏఎస్ ప్రమేయం ఉన్నట్లు వినపడుతోంది. కలుగులోని పాములు బయటకు వస్తున్న రీతిలోనే విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో కొత్తవారి పేర్లు వినపడుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి కార్యాలయంలో ముఖ్య భూమిక వహించిన సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రమేయం కూడా ఈ కుంభకోణంలో ఉన్నట్టు శనివారం అధికారిక వర్గాల్లో వినపడింది. అప్పటి ముఖ్యమంత్రి జగన్ కు కళ్లు, చెవులు ఆయనే అన్నట్లుగా ఆ అధికారి వ్యవహరించారు. మంత్రులు సయితం జగన్ ని కలుసుకోవాలంటే అధికారి అనుమతి తీసుకోక తప్పదే కాదు. ఆయన కారణంగా పార్టీకి, వైసీపీ ప్రజలకు జగన్ దూరం అయ్యారనే అభిప్రాయం లేకపోలేదు. ఆ అధికారే ఈ మద్యం కుంభకోణం లో కీలకంగా వ్యవహరించినట్టు తెలుస్తుంది. శనివారం ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని రెండో రోజు సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. శనివారం ఉదయం విజయవాడ జిల్లా జైలులో ఉన్న రాజ్ కసిరెడ్డిని ముందుగా ప్రభుత్వాస్పత్రికి తరలించి అక్కడ వైద్య పరీక్షల అనంతరం సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. కసిరెడ్డిని వారం రోజుల పాటు విచారణకు కోర్టు అనుమతిచ్చిన విషయం తెలిసిందే. నిన్న తొలిరోజు రాజ్‌ను కస్టడీలోకి తీసుకున్న సిట్ అధికారులు మద్యం కుంభకోణానికి సంబంధించి పలు ప్రశ్నలు సంధించారు. అయితే వీటిలో చాలా వాటికి రాజ్ సమాధానాలు చెప్పనట్లు తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం పాలసీ ఏర్పాటు నుంచి కసిరెడ్డి పాత్ర ఉన్నట్లు సిట్ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో మొత్తం మూడేళ్ల పాటు ఈ వ్యవహారం నడిచినట్లు గుర్తించిన సిట్... ఈ స్కాంలో ఎవరెవరి పాత్ర ఎంత వరకు ఉంది.. ఎవరెవరు ఆదేశాలు ఇచ్చారు అనే ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. అలాగే దేశ వ్యాప్తంగా అమలవుతున్న డిమాండ్ ఉన్న బిస్టరీ కంపెనీలను ఏపీ వరకు మూయించేసి.. కొత్త వారికి అనుమతివ్వడం.. వారి ద్వారా మద్యం తయారు చేయించి.. నెలవారీగా ముడుపులు తదిర వ్యవహారం అంతా కసిరెడ్డి ఆధ్వర్యంలోనే నడిచినట్లు తెలుస్తోంది.

# అమరావతి సభ విజయవంతమైనందుకు

# ప్రజలు సంతోషించారు

- గత పాలకులు అమరావతిని భ్రమరావతి అని ఎద్దేవ చేశారు
- ప్రధాన మంత్రే స్వయంగా ముఖ్యమంత్రి పనితనానికి కితాబిచ్చారు
- రాబోయే కాలంలో ఏఐ, ఐటీ, క్వాంటం కంప్యూంటింగ్‌లకు కేరాఫ్ గా అమరావతి
- ప్రపంచంలో అమరావతి నెంబర్ వన్ సిటీగా అవతరించనుంది



అమరావతి పునః ప్రారంభ సభ చాలా గొప్పగా విజయవంతం అయ్యిందని అందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంతోషించారని సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ ల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. బందరు రోడ్డులో గల మంత్రి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిని దేవతల రాజధాని అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెప్పారన్నారు. దేవతలు సంచరించే చోట రాక్షసులు కూడా ఉండటం సహజమన్నారు. 5 కోట్ల మంది తెలుగువారు మద్దతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉందని మంత్రి తెలిపారు. అమరావతిని భవిష్యత్తులో ఏఐ, ఐటీ, క్వాంటం కంప్యూంటింగ్ లకు కేంద్రంగా వర్ధిల్లే ముఖ్యమంత్రి చేస్తారన్నారు. రూ. 58,000 కోట్ల అభివృద్ధి పనులకు నిన్న ప్రధాన మంత్రి వేదిక నుంచి ప్రారంభించారన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తమ అనుభవంతో గాడిలో పెట్టగలరని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రాజధాని ప్రజలను నానా రకాలు గా ఇబ్బంది పెట్టి, అమరావతి ప్రజలను భయపెట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ను చూసి స్ఫూర్తి పొందానని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ అనటం ముఖ్యమంత్రి గొప్ప పనితనానికి నిదర్శనమన్నారు. దేశాన్ని గాడిలో పెట్టిన ఏకైక ప్రధాని మోదీ అని అన్నారు. పహల్గామ్ ఉగ్రమూకల దాడి విషయంలో ముఖ్యమంత్రి ప్రధాన మంత్రికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. అమరావతిని భ్రమరావతి అని గత పాలకులు విమర్శలు చేశారన్నారు. అమరావతి పునః ప్రారంభానికి ఆహ్వానించినా గత పాలకులు రాలేదన్నారు. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటికైనా గుర్తించాలన్నారు. అమరావతి పునః. ప్రారంభ పనులు చాలా గొప్పగా మొదలయ్యాయన్నారు. అమరావతి పై విషం చిమ్మిన గత పాలకులు, స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలన్నారు. అలా చేస్తే తెలుగు ప్రజలు క్షమించక పోయినా దేవుడు అయినా వారిని క్షమిస్తాడేమోనన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తితోపాటు, పోలవరం బనకచర్ల నదుల అనుసంధాన ప్రాజెక్టు కూడా సాధ్యమేనని ముఖ్యమంత్రి నిరూపించారన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తారన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి కల్పించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అమరావతి పునః ప్రారంభ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలాదిమంది ప్రజలు గ్రామాల్లో ఉండిపోయారన్నారు. సభలో మోడీ చంద్రబాబు పనితీరుపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర అభివృద్ధి పై ఆయనకు ఉన్న కమిట్ మెంట్ ను తెలియజేస్తుందన్నారు. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి కీర్తించారన్నారు. అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసుల విచారణలో బయటపడుతుందన్నారు. ఇప్పటి వరకు అమరావతి రాజధాని పై ఉన్న అనుమానాలు పటాపంచలు అయిపోయాయని దీన్ని రాష్ట్ర ప్రజలతోపాటు అందరూ గుర్తించారన్నారు.

# ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తున్నాం

- బెంగళూరులో ఫుల్ టైమ్, తాడేపల్లి ప్యాలెస్‌లో పార్ట్ టైమ్ ఉండే జగన్‌కు రాష్ట్రం గురించి ఏమి తెలుసు?
- మార్క్ ఫెడ్ ద్వారా, ఇతర శాఖల ద్వారా కొనుగోలు చేస్తున్నాం
- మంత్రి అచ్చెన్నాయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఐదేళ్ళ వైసీపీ పాలనలో పండించిన పంటలకు మద్దతు ధర కల్పించకుండా వారి కష్టం నుంచి కూడా కమీషన్లు తీసుకున్న నీచ చరిత్ర వైసీపీ నేతలదని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. మట్టిని దైవంగా, పైరుని ప్రాణంగా భావించే రైతన్న గత ఐదేళ్ళలో వైసీపీ నేతల చర్యలతో ఒక్క రోజు కూడా సంతోషంగా ఉన్న దాఖలాలు లేవన్నారు. ఆరుగాలం శ్రమించి రైతు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలన్నా వైసీపీ నేతలకు జే ట్యాక్స్ కట్టాల్సిన పరిస్థితి నాడు ఉండేదని, నేడు పంటలను నేరుగా అమ్ముకోవడంతో పాటు 24 గంటల్లోపు చెల్లింపులు చేస్తూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని శనివారం మీడియాకు వివరించారు. మార్కెట్ లో ధర తక్కువ ఉన్న పంటలకు మార్క్ ఫెడ్ ద్వారా, ఇతర శాఖల ద్వారా కొనుగోలు చేస్తూ రైతుల్ని ఆదుకుంటున్న విషయం ఒకసారి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి చూస్తే తెలుస్తుంది. మిర్చికి కనీస మద్దతు ధర 11,781 ఉంటే ప్రస్తుత మార్కెట్ లో ధర 13,300 పలుకుతుంది . అంటే అంతకన్నా తక్కువ ఇచ్చి రైతులను రోడ్డున పడవేయ్యాలన్నది వైసీపీ కుట్ర? ప్రత్తికి రూ. 7,121 ఎంఎస్ పీ ఉంటే మార్కెట్ లో రూ. 8 వేల వరకు ఉంది, శెనగ రూ.5,650 ఎంఎస్పీ ధర ఉంటే మార్కెట్ లో 5,661 నుంచి 6,249 పలుకుతోంది. అంటే వీటిని ఎంఎస్ పీకి కొని రైతులకు అన్యాయం చేయమంటావా జగన్ అని ప్రశ్నించారు. మార్కెట్ లో ధరలు పడిపోతే మేము నీలా పబ్జీ ఆడుతూ కూర్చోలేదు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని రైతులను ఆదుకుంటున్నాం. కందులు రూ.6,500 కు ధర పడిపోతే రూ.7,550 చొప్పున 55 వేలకు పైగా మెట్రిక్ టన్నులు, మినుములు రూ.6వేల 300 లు మార్కెట్ ధర ఉండగా రూ.7,400 ధర చొప్పున 18.02 మెట్రిక్ టన్నులు, పెసలు 7,800 మార్కెట్ లో ధర ఉంటే 8,682 చొప్పున 5,476 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం. ఇవేమీ మీ కంటికి కనిపించడంలేదా? ఇంకా కొనడానికి సిద్ధంగా ఉన్నాం. టమాటాకు కనీస మద్దతు ధర లేకపోయినప్పటికీ రైతులను ఆదుకోవడం కోసం ధర తగ్గినప్పుడల్లా రైతు బజార్ల ద్వారా విక్రయించి రైతులకు అండగా నిలబడుతున్నాం. పత్తిని సీసీఐ ద్వారా 14 వందల కోట్ల రూపాయిల విలువైన పంటను కొనుగోలు చేశాం. పొగాకు బోర్డు ద్వారా పొగాకు ధరలను ఎప్పటికప్పుడు పరిశీలించి పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బోర్డు వారితో సంప్రదింపులు జరిపి 20 కి.మీ మేరా రవాణా ఖర్చులు కూడా భరించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. రైతులు సంతోషంగా ఉండడం ఇష్టం లేకే బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. 3 వేల కోట్లు ధర స్థిరీకరణ నిధి పెడ్తానని వైసీపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చి గత ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.1525 కోట్లు మాత్రమే. కూటమి ప్రభుత్వం ఈ పదినెలల కాలంలో రూ.6వేల కోట్ల రూపాయల మేర ధరల స్థిరీకరణ కింద ఖర్చు చేయడం జరిగింది.

# ఏపీలో ట్రాన్స్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ

- ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ
- భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్ మీడియా ఎంటర్టైన్ మెంట్ సిటీ ఏపీకి రావడంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్
- క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్న టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్–2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా తమ సహకారాన్ని ప్రకటించినట్లు మంత్రి కందుల దుర్గేష్ శనివారం పేర్కొన్నారు. మే 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు తొలిసారి ఇండియాలో ప్రత్యేకించి ముంబయిలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ సమ్మిట్) సమ్మిట్ –2025 లో ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఏపీకి వచ్చే సందర్శకులు లీనమయ్యేలా థీమ్ పార్క్ లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో–ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి వెల్లడించారు. అంతేకాక ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం మరియు డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని వివరించారు. ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేష్ వియత్నాంలో ఉండటంతో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు మరియు క్రియేటర్స్ ఇంక్ లండన్ ఛైర్మన్ సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్, సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్, గ్లోబల్‌గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో ఛైర్మన్ నోవాక్వార్క్ లు ఈ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇటీవలే క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రతినిధులు కొందరు వెలగపూడి సెక్రటేరియట్ లోని మంత్రి పేషీలో ఈ విషయంపై చర్చించారు. మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. వేవ్స్ రౌండ్‌టేబుల్ ను సందర్శించిన పలువురు ప్రముఖులు మరియు హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ నుండి కొంతమంది ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ. 300 కోట్ల కేంద్ర నిధులను రాబట్టారు..పర్యాటక రంగంలో రూ. 1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టి 8 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. తద్వారా వేలాది సంఖ్యలో యువతకు ఉపాధి దక్కనుంది. తాజా ఒప్పందంతో మరింత మంది యువతకు ఉపాధి కలిగే అవకాశం ఉంది. వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ ఈ అంశంపై మాట్లాడుతూ క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో భాగస్వామ్యం అనేది రాష్ట్రాన్ని చలనచిత్ర, వినోద పర్యాటకం అభివృద్ధికి తాము చేసిన ప్రయత్నాలలో ఒక ఉత్తేజకరమైన మైలురాయిని సూచిస్తుందన్నారు.. ఈ అవగాహన ఒప్పందం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే మించినదని పేర్కొన్నారు. ప్రతిభ, ఆవిష్కరణ, పర్యాటక అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించేందుకు ఇది దోహదపడనుందన్నారు. క్రియేటర్‌ల్యాండ్ ఏర్పాటు చేసే ప్రపంచ స్థాయి ప్రొడక్షన్ హబ్ ద్వారా వినోద ఆర్థిక వ్యవస్థ పెరగడమే గాక, థీమ్ పార్కులు, ప్రేక్షకులు లీనమయ్యేలా జోన్‌లు, ప్రపంచ ఉత్పత్తి కేంద్రాల ద్వారా సందర్శకుల అనుభవాలను కూడా మారుస్తుందన్నారు. ఈ సాంస్కృతిక, ఆర్థిక పరివర్తనకు నాయకత్వం వహిస్తుందన్నందుకు గర్వపడుతున్నామన్నారు. ఈ సహకారం వైవిధ్యమైన, అధిక–నాణ్యత ఉత్పత్తికి తమ నిబద్ధతకు మద్దతు ఇస్తుందన్నారు. అత్యాధునిక సాంకేతికత మరియు అసాధారణమైన కంటెంట్‌తో నడిచే ఏవీజీసీ, వీఎఫ్ఎక్స్ సహా మీడియా మరియు వినోద రంగానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.. డిజిటల్ వినోదంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం, పరిశ్రమ మరియు వినియోగదారులతో మరింత అర్థవంతమైన మార్గాల్లో కనెక్ట్ అవ్వడం లక్ష్యంగా ఈ ఎంవోయూ కుదుర్చుకున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. వివరాలు పరిశీలిస్తే క్రియేటర్‌ల్యాండ్ 5–6 ఏళ్లల్లో రూ. 8000 – 10,000 కోట్ల మధ్య పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా వేయబడింది. ఇది ఏఐ ఆధారిత రియల్ టైమ్ రెండరింగ్ మరియు వాల్యూమెట్రిక్ క్యాప్చర్ టెక్నాలజీలు, ఇమ్మర్సివ్ థీమ్ పార్కులు, గేమింగ్ జోన్‌లు, ఎస్పోర్ట్స్ అరీనాలు మరియు గ్లోబల్ సినిమా కో–ప్రొడక్షన్ జోన్‌లు, వీఎఫ్ఎక్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, గేమింగ్ మరియు ఇమ్మర్సివ్ స్టోరీ టెల్లింగ్‌లో యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ ద్వారా ఆధారితమైన వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్‌ను రూపొందించడానికి ఉపయోగపడుతుంది. అంతేగాక ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని మిగిలిన ప్రాంతాల నుండి సృజనాత్మక మరియు సాంకేతిక డొమైన్‌లలో నైపుణ్యం, ఉపాధి అవకాశాలకు మార్గం కానుంది. అంతేగాక ఏఐ, ఆర్ అండ్ డీ, వీఎఫ్ఎక్స్, గేమింగ్ , వినోదం, టెక్, పర్యాటక రంగాలలో 1,50,000కు పైగా కొత్త ఉద్యోగాలను కల్పించేందుకు అవకాశం ఉంది. పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామన్నారు.

# అప్పుడు మట్టి-ఇప్పుడు సున్నం

- ప్రధాని పర్యటనపై షర్మిల విమర్శలు
- విభజన చట్టం బాధ్యతలను ప్రధాని విస్మరించారు
- నూతన రాజధాని నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన కేంద్రం చేయాల్సిందే
- మోడీని నమ్మి మరోసారి మోసపోవద్దని చంద్రబాబుకు సూచన
- బాబుగారు... అప్పులతో రాజధాని నిర్మించి ప్రజలపై వడ్డీ భారం వేయవద్దు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాని నరేంద్ర మోది 2015లో అమరావతి శంకుస్థాపనకు మరచెంబుతో మట్టి తీసుకు వచ్చారని, ఇప్పుడు ఏపీ ప్రజల మొఖాన సున్నం కొట్టారని పీసీసీ చైర్ పర్సన్ షర్మిలా రెడ్డి విమర్శించారు. శనివారం ఆమె శుక్రవారం నాటి అమరావతి పర్యటనపై మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ప్రధానిపై విమర్శలు ఎక్కుపెట్టారు. మోడి తీరు చూస్తుంటే చిచ్చుబుడ్డి తుస్సు మంది అనక తప్పదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 94(3) సెక్షన్ ప్రకారం నవ్యాంధ్ర నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే బాధ్యతని పేర్కొన్నారు. నూతన రాజధానిలో మౌలిక సదుపాయాలను కేంద్రం కల్పించి ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. విభజన చట్టం కేంద్రం చేయాల్సిన విధులను స్పష్టంగా చెబుతుంటే, ప్రధాని మోదీ గారు మనకు ఏమిచ్చారని ప్రశ్నించారు. ఆనాడు 2015లో మట్టి కొట్టారు. నేడు సున్నం కొట్టి వెళ్ళారని విమర్శించారు. 10 ఏళ్ల క్రితం ఏం చెప్పి ఆంధ్రులకు తీరని ద్రోహం చేశారో, నేడు అవే అబద్ధాలను అందంగా చెప్పి ఘరానా మోసం చేశారన్నారు. మళ్ళీ అభివృద్ధి చేస్తాం, భుజాలు కలుపుతాం అంటూ బూటకపు మాటలు చెప్పారన్నారు. 5 కోట్ల మంది కలల సౌధం అమరావతికి 2015 నుండి అన్ని చేశామని పచ్చి అబద్ధాలు చెప్పారని, అన్ని ఇస్తే మాకు రాజధాని నిర్మాణం ఇంతవరకు ఎందుకు కాలేదని సందేహం వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణానికి ఖర్చయ్యే లక్ష కోట్లలో ఒక్క రూపాయి అయినా ప్రకటించారా ? రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అని హామీ ఇచ్చారా ? కనీసం అమరావతికి చట్టబద్ధత ఇస్తున్నామని చెప్పారా? – పోనీ విభజన హామీలపై టైమ్ బాండ్ క్లారిటీ ఇచ్చారా ? అని ప్రశ్నలు సంధించారు. ఈ విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఏదో ఉద్ధరిస్తారని, కాసులు కురిపిస్తారని నమ్మి, ఒకసారి రాత్ర గోతిలో పడ్డ చంద్రబాబు, మళ్ళీ మోడీని పిలిచి అదే గోతిలో పగలు పడ్డారని అపహాస్యం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాను అడిగిన ప్రశ్నిలకు సమాధానం ఇవ్వాలన్నారు. రాజధానికి కావాల్సింది అప్పులు కాదు..నిధులు, రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, అప్పు పుట్టనిదే జీతాలకు దిక్కులేదని చెప్పే మీరు రాజధాని నిర్మాణానికి ఎవరిని అడిగి రూ.60 వేల కోట్లు అప్పు తెస్తున్నారు ? అని ప్రశ్నించారు. తీసుకున్న వడ్డీల భారాన్ని మోసేదెలా? అని షర్మిలా ప్రశ్నించారు. వరల్డ్ బ్యాంక్, ఎడిబి, కె?ఎఫ్.డబ్ల్యు, హడ్కోల దగ్గర రాష్ట్రాన్ని ఎందుకు తాకట్టు పెడుతున్నారు ? అని ప్రశ్నించారు. – ప్రభుత్వ భూములు అంటే ప్రజల ఆస్తి వాటిని అమ్మి రాజధాని ఎలా కడతారు ? కేంద్రం మెడలు వంచే దమ్ములేక, భావితరాల మీద అప్పు భారం ఎందుకు మోపుతున్నారో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పాలని కోరారు.

## సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

### అమరావతి పున: ప్రారంభ కార్యక్రమం విజయవంతంపై హర్షం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పున: ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియాకి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియ చేశారు. ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి....మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం అని తెలుపుతూ...ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## మోడీ పర్యటనపై మిశ్రమ స్పందన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాని మోది అమరావతి పర్యటన పట్ల మిశ్రమ స్పందన లభిస్తోంది. కొత్తగా ఎటువ ంటి ప్రకటన లు చేయకపోయినా, అమరావతి నిర్మాణంలో నేనూ బాధ్యత తీసుకుంటాను....కలిసి నిర్మిద్దామని ప్రధాని వెల్లడించారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు, నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయగల సమర్థత చంద్రబాబుకు ఉందని, గుజరాత్ ముఖ్యమంత్రిగా తాను పని చేసిన సమయంలోనే ఆయన నుంచి ఇటువంటి విషయాలను తెలుసుకున్నానని సభాముఖంగా చెప్పారు. హైదరాబాద్ ని అంతార్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలను తాను అక్కడికి వెళ్లి అప్పుడే పరిశీలించి, అందుకు అనుగుణంగా గుజరాత్ లో భారీ ప్రాజెక్టులు చేపట్టానని చెప్పారు. ఇటువంటి సమర్థత, దీర్ఘకాలిక ప్రణాళిక, విజన్ కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిని ఫీచర్ సిటీగా తీర్చిదిద్దుతారనే నమ్మకం తనకు ఉందని ప్రకటించి ఏపీ ప్రభుత్వానికి, ప్రజలకు నైతికంగా మద్దతు పలికారు. మాటల మాంత్రికుడు మోది ప్రసంగం టీడీపీ అనుకూల వర్గాలకు, ప్రగతి కాములకు సానుకూలంగానే కనిపించాయి. కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి రావడానికి ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎంతో సాయ పడిన నేపథ్యంలో అమరావతి నిర్మాణంలోనూ మోది తన వంతు సహకారం అందిస్తారనే భావనకు వచ్చారు. అందుకు అనుగుణంగానే ఏపీ ప్రభుత్వం అమరావతి పున: నిర్మాణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టింది. ఒక నెల రోజుల నుంచే ఏర్పాట్లు ప్రారంభించింది. అందుకు అనువుగానే ప్రధాని పర్యటనకు ఒకటి రెండు రోజుల ముందుగానే అమరావతికి పెద్ద హైప్ వచ్చింది. ఈ ఏర్పాట్లు, హడావుడి చేసి ప్రధాని అమరావతి నిర్మాణానికి ఇంతకు పూర్వం ప్రకటించిన సహాయాలు, ప్రాజెక్టులు కాకుండా కొత్తగా మరి కొన్ని ప్రకటనలు చేస్తారని చాలా మంది ఊహించారు. మీడియా కూడా దీనిని మరింతగా హైప్ చేసింది. కొందరైతే అమరావతిని దేశ రెండో రాజధానిగా ప్రకటన చేయాలని ప్రకటనలు కూడా చేశారు. రాష్ట్ర విభజన హామీల అమలుకు ఈ సందర్భంలోనే ప్రకటన చేస్తారని ఆశించారు. అయితే ఇటువంటి హామీలపై ప్రకటనలు రావనే అభిప్రాయం మేదావి వర్గం బావించింది. వారికి ప్రధాని ప్రసంగం పెద్దగా ఆశ్చర్యం కాకపోయినా, టీడీపీ కార్యకర్తలు, రాజధాని గ్రామాల ప్రజలకు కొంత వరకు నిరుత్సాహాన్ని కలిగించాయి. నిధుల ప్రకటన లేకపోవడం, విభజన హామీల పై స్పష్టత లేకపోవడం వల్ల ముఖ్యంగా ఆర్థిక సహాయం ఆశించిన వారికి మోదీ పర్యటన నిరాశ, నిరుత్సాహాన్ని మిగిల్చింది.

## నేడు భగీరథ మహర్షి జయంతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సగరుల కుల దైవం భగీరథ మహర్షి జయంతిని ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. దీనిలో భాగంగా విశాఖలోని గాజువాకలో భగీరథ మహర్షి రాష్ట్ర స్థాయి జయంతి నిర్వహించనున్నారు. ఈ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పాల్గొననున్నారు. ఈ సందర్భంగా భగీరథుని విగ్రహాన్ని మంత్రి సవిత ఆవిష్కరించనున్నారు. భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీచేసిన విషయం విధితమే. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీచేశారు.

### రాజధాని నిర్మాణ పనులు

## వేగవంతం చేస్తున్న ప్రభుత్వం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నెల రోజుల నుంచి ప్రధాని మోది పర్యటన విజయవంతం చేయడానికి కృషి చేసిన అధికారులు, మంత్రులు ఆ పర్యటన పూర్తయిన మరునాడే అమరావతి పనుల ప్రారంభానికి సిద్ధం అయ్యారు. ప్రధాని చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడం తో పనులను మరింత వేగవంతం చేయాలనే భావనకు ప్రభుత్వం వచ్చింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు లు డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో చర్చలు జరిపారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ,హై కోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేశారు. ఆయా భవనాల డిజైన్లు ను మంత్రి,అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరించారు.

## జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్ర ప్రణాళికా శాఖలో ఖాళీగా ఉన్న 175 యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్ రూపకల్పన, ప్రభుత్వ 4 కార్యక్రమాల సమన్వయం కోసం ఈ నియామకాలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఈ యంగ్ ప్రొఫెషనల్స్ నియామకాలు ఏడాది కాలానికి ఒప్పంద పద్ధతిలో జరుగుతాయి. అభ్యర్థుల పనితీరు, అవసరాల ఆధారంగా ఈ కాంట్రాక్టు కాలాన్ని భవిష్యత్తులో పొడిగించే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఈ యంగ్ ప్రొఫెషనల్స్ పనిచేయాల్సి ఉంటుంది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంబీఏ లేదా ఏదైనా పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) డిగ్రీని కలిగి ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 60,000 చొప్పున వేతనం చెల్లించనున్నట్లు ప్రభుత్వం నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. వయోపరిమితి విషయానికొస్తే, 2025 మే 1వ తేదీ నాటికి అభ్యర్థి వయసు 40 ఏళ్లు మించకూడదని పేర్కొన్నారు.

# ఇండియన్ సెన్సిబిలిటీస్‌తో కూడిన ఇంటర్నేషనల్ ఫిలిం చూడబోతున్నారు



సూర్య హీరోగా నటించిన రెట్రో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు హీరో విజయ్ దేవరకొండ. ఈ ఈవెంట్ లో విజయ్ దేవరకొండ మాటల్లో ట్రైబ్ అనే పదం వచ్చింది. ఈ మాటను కొందరు అపార్థం చేసుకుని హర్ట్ అయ్యారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో విజయ్ దేవరకొండ తన మాటలపై స్పష్టత ఇచ్చారు. ట్రైబ్ అని తను వాడిన పదం వెనక ఉద్దేశం భూమ్మీద తొలినాళ్లలో మనమంతా తెగలుగా, జాతులుగా ఉన్నామని చెప్పడమే కానీ అందులో షెడ్యూల్ ట్రైబ్స్ గురించి కాదని విజయ్ వివరణ ఇచ్చారు. షెడ్యూల్ ట్రైబ్స్ వారిని తాను ఎంతగానో గౌరవిస్తానని, ప్రేమిస్తానని, వారూ మన సమాజంలో ఒక ముఖ్య భాగమని భావిస్తానని విజయ్ దేవరకొండ తన తాజా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా వెల్లడించారు. విజయ్ దేవరకొండ స్పందిస్తూ - రెట్రో ఈవెంట్ లో నేను మాట్లాడిన మాటలు కొందరిని ఇబ్బంది పెట్టాయనే విషయం నా దృష్టికి వచ్చింది. కానీ నా మాటల్లో ఎవరినీ బాధ పెట్టాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. షెడ్యూల్ ట్రైబ్స్ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ. నేను మన సమాజంలో ఐక్యత ఉండాలి, ఒక్కటిగా మనమంతా ముందుకెళ్లాలనే చెప్పాను. దేశమంతా ఒక్కటిగా నిలబడాలని మాట్లాడాను. మానవ జాతి తొలినాళ్లలో ట్రైబ్స్, క్లాన్స్ గా ఉండేవాళ్లం. ఆ ఉద్దేశంతో ట్రైబ్ అనే మాట వాడాను. ఈ మాటకు ఎవరైనా హర్ట్ అయితే చింతిస్తున్నాను. శాంతి, పురోభివృద్ధి, ఐక్యత కోసం నా సినిమా మీడియంను ఉపయోగిస్తాను అన్నారు.

## 'రెట్రో' ఈవెంట్ లోని తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చిన హీరో విజయ్ దేవరకొండ

'భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబి నేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న అత్యంత భారీ చిత్రం, సన్సేషనల్ చిత్రం ప్రకటన ఇటీవల అధికారికంగా వచ్చేసింది. ఏప్రిల్ 8 (నేడు) ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రస్టేజియస్‌గా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇండియన్ సినిమా పరిశ్రమనలా నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందర్ని సర్‌ప్రైజ్ చేసిన సంగతి విదితమే. కాగా ఈ వీడియోకు వచ్చిన స్పందన అంతా ఇంతా కాదు. ఈ ఇద్దరి సన్సేషన్ కలయికలో రాబోతున్న సినిమా ఎలా వుండబోతుందనే ఓ ఊహకు ఈ వీడియో ఊతం ఇచ్చింది. ఈ వీడియో చూసిన వాళ్లందరూ ఎదో అద్భుతంగా జరగబోతుందని ముందే ఊహించేసుకు న్నారు. ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్-ఇండియా చిత్రంతో, మూడు ముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ పుష్ప చిత్రంతో దేశవ్యాప్తంగా అభిమా నుల్ని సంపాదించిన, జాతీయ అవార్డు గ్రహీత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌బీ మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. ప్రస్తుతం ప్రాజెక్ట్ ఎ22 ఎ6గా పిలవబడుతున్న ఈ చిత్రం, భారతీయ విలువలతో కూడిన కథ నంతో కూడిన ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగించేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్పబడుతోంది. ఈ ప్రత్యేక వీడియో చూసిన అందరూ ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ మ్యాజిక్ జరగబోతుందని, ఈ చిత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాలీవుడ్ స్థాయి మేకింగ్ ఉండబోతుందని అర్థమవుతోంది. సంచలన దర్శకుడు అట్లీ తొలిసారిగా తెలుగులో రూపొందిస్తున్న అంతర్థాతీయ పాన్ ఇండియా సినిమా ఇది.



## మే 16న స్పిరిట్ మీడియా "23"



మల్లేశం, 8 ఎ.ఎమ్. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23"తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. మే 16న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల విడుదలైన టీజర్ సెన్సేషనల్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. కోసి కోయ్యంగానే సాంగ్ వైరల్ అయి సినిమాపై ఎక్సైట్మెంట్ ని పెంచింది. ఈ చిత్రానికి మార్క్ కె రాబిన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. అనిల్ ఆలయం ఎడిటర్, లక్ష్మణ్ ఏలే ఆర్ట్ డైరెక్టర్.

## 'వేవ్స్ 2025' లో వరల్డ్స్ బిగ్గెస్ట్ సినిమా స్క్రీన్ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్

ప్రపంచంలోనే బిగ్గెస్ట్ సినిమా స్క్రీన్‌తో నాగపూర్‌లో మొదటిసారిగా నిర్మించబోయే ఈ సినిమా థియేటర్ భారతీయ సాంకేతిక రంగానికి ఒక మార్గదర్శకంగా నిలవనుంది. ఎంటర్ టైన్మెంట్ లో మోడరన్ ఇండియాకి ఇది ఒక గర్వకారణంగా మారబోతోంది."వరల్డ్స్ బిగ్గెస్ట్ సినిమా స్క్రీన్ నిర్మించేందుకు అవకాశం దక్కడం నాకు గర్వకారణం. ఇండియన్ ఎంటర్ టైన్మెంట్ ప్రపంచ స్థాయిలోకి తీసుకెళ్లాలని ప్రధాని లక్ష్యం.



అదే ప్రేరణగా ఈ ప్రయత్నం మొదలైంది. మా విజన్‌ని అర్థం చేసుకుని ఈ కలను నిజం చేసేందుకు మమ్మల్ని నమ్మిన ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని అభిషేక్ అగర్వాల్ అన్నారు. "సినిమాను మరింత గొప్పగా మార్చడమే మా యు.వి. క్రియేషన్స్ లక్ష్యం. గొప్ప సినిమాలు తీయడమే కాదు, అద్భుతమైన థియేటర్లు కూడా నిర్మించడమే మా ధ్యేయం. ప్రపంచపు అతిపెద్ద స్క్రీన్‌ని నాగపూర్‌లో నిర్మించబోతున్నాము. మా పరిశ్రమ సామర్థ్యాలపై నమ్మకం ఉంచిన ప్రధాని మోదీకి మా కృతజ్ఞతలు" అని విక్రమ్ రెడ్డి అన్నారు.

## ఉత్తమ సినిమాటోగ్రఫర్‌గా కుశేందర్ రమేష్ రెడ్డికి పురస్కారం



'రజాకార్' చిత్రంలో తన విజువల్స్‌తో అందరినీ మెస్మరైజ్ చేశాడు సినిమాటోగ్రఫర్ కుశేందర్ రమేష్ రెడ్డి. ఈ 'రజాకార్' చిత్రంలోని విజువల్స్‌కు గుర్తింపు లభించింది. 15వ దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ సినిమాటో గ్రఫర్‌గా కుశేందర్ రమేష్ రెడ్డి పురస్కారం లభించింది. కేకే సెంథిల్ కుమార్ దగ్గర 'ఈగ', 'బాహుబలి 1','బాహుబలి 2' 'ఆర్.ఆర్. ఆర్'కి చీఫ్ అసోసియేట్‌గా పని చేస్తూ అంచలంచెలుగా ఎదుగుతూ ఇలా దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ కెమెరామెన్‌గా నిలిచారు. నిజాం రాజు నిరంకుశ పాలనను, రజాకర్ల దౌర్జన్యాల్ని మట్టు పెట్టి నిజాం రాజ్యాన్ని భారత దేశంలో కలిపిన మహ నీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్. చరిత్రలో దాగి ఉన్న నిజాన్ని, ఎవ్వరికీ తెలియని వీర గాథల్ని యాటా సత్యనారాయణ 'రజాకార్' చిత్రంగా తెరపైకి తీసు కువచ్చారు. ఇక ఆయన విజన్‌కు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా తోడు అయింది. చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఈ చిత్రాన్ని మల్చడంలో ఆయన సినిమాటోగ్రఫీ ఎంతగానో తోడైంది. కదిలించే విజువల్స్‌తో మెప్పించిన కుశేందర్ రమేష్ రెడ్డి ప్రస్తుతం ఉత్తమ సినిమాటోగ్రఫర్‌గా 15వ దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో అవార్డును అందుకున్నారు.

## నా కెరీర్‌లో చాలా స్పెషల్ #సింగిల్ మూవీ

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతాఆర్ట్స్ బ్యానర్ లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. చసింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఇవానా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**



డైరెక్టర్ కార్తీక్ ఒకరోజు కాల్ చేసి ఈ సినిమా గురించి చెప్పారు. కథ విన్నాను. చాలా నచ్చింది. శ్రీ విష్ణు. వెన్నెల కిషోర్, కేతిక ఇలా చాలా అద్భుతమైనటువంటి నటులు ఉన్నారు. గీతఆర్ట్స్ లాంటి గొప్ప సంస్థ ఉంది. నేను తెలుగులోకి రావడా నికి ఇదే యాప్ట్ అనిపించి చేశాను.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

ఇందులో హరిణి అనే పాత్రలో కనిపిస్తాను. నాది చాలా జోవియల్ అండ్ ప్లజెంట్ క్యారెక్టర్. హరిణి డాన్సర్. తన క్యారెక్టర్ లో చాలా ఎమోషన్ ఉంటుంది. ఫ్యామిలీ అటాచ్మెంట్ ఉంటుంది. తాను ఎవరినైనా ఇష్టపడితే వాళ్లకోసం ఏదైనా చేయడానికి సిద్ధపడుతుంది. ఈ క్యారెక్టర్ ని ప్లే చేయడం చాలా ఎంజాయ్ చేశాను. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడానికి చాలా ప్రయత్నించాను. నా కోయాక్టర్స్ చాలా హెల్ప్ చేశారు. నేను సెట్స్‌లో తెలుగులో మాట్లాడడానికి ప్రయత్నించే దాన్ని. తెలుగు బ్యూటిఫుల్ లాంగ్వేజ్. శ్రీ విష్ణు తెలుగుని చాలా స్పీడ్ గా మాట్లాడుతారు. ఆయన మాట్లాడుతున్నప్పుడు నాకు మొదట్లో అర్థమయ్యేది కాదు. తర్వాత మెల్లమెల్లగా అలవాటు పడ్డాను. ఆయన చాలా సపోర్ట్ చేశారు.

**ఇది ఎలాంటి సినిమా ?**

ఇది చాలా ఫన్ మూవీ, ఫ్యామిలీ అందరితో కలిసి థియేటర్స్ లో చాలా ఎంజాయ్ చేయొచ్చు. లాఫ్ రైడ్‌లా ఉంటుంది. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా.కచ్చితంగా చాలా మంచి స్టార్ట్ అవుతుందని భావిస్తున్నాను.ఈ సినిమా నా కెరి యర్‌లో చాలా స్పెషల్ ప్లేస్ ఉంటుంది. నాకు డాన్స్ అంటే చాలా ఇష్టం. నా క్యారెక్టర్ డాన్సర్ అని తెలిసినప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్టు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ విన్న వెంటనే నాకు చాలా ఎక్సైటింగ్ అనిపించింది ఆ ఎక్సైట్ మెంట్ ఆడియన్స్ లో కూడా ఉంటుందని నా నమ్మకం.



## స్ట్రీమింగ్ మినిట్స్‌తో సన్సేషన్ సృష్టిస్తున్న 'టుక్ టుక్'

వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. ఈ కోవలోనే ఇటీవల థియేటర్‌లో విడుదలై ఓ కొత్త అనుభూతిని పంచిన 'టుక్ టుక్' చిత్రం ఇప్పుడు ఓటీటీ అమెూజాన్ ప్రైమ్‌లో స్ట్రీమ్ అవుతోంది. ఓటీటీలో కూడా ఈ చిత్రానికి అనూహ్యమైన స్పందన వస్తోంది. ముఖ్యంగా అమెూజాన్ టాప్ ట్రెండింగ్ సినిమాల్లో టాప్ టెన్‌గా ఉండటంతో పాటు ఇప్పటి వరకు యాభై మిలియన్‌ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో సరికొత్త సంచలనం సృష్టించింది. ఓ చిన్న సినిమాకు ఓటీటీలో ఇలాంటి ఆదరణ లభించడం చాలా అరుదుగా జరుగుతోంది. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మించారు. నిర్మాతలు మాట్లాడుతూ థియేటర్‌తో పాటు మా సినిమాకు ఓటీటీలో కూడా మంచి ఆదరణ లభించడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో ఉన్న సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ అందర్ని అలరిస్తుంది. ముఖ్యంగా చిత్రంలో స్కూటర్ మ్యాజిక్ పవర్స్‌ను పెద్దలతో పాటు పిల్లలు కూడా ఎంజాయ్ చేస్తున్నారు.

## ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది

నేచురల్ స్టార్ నాని సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ HIT 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే 1న పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ అయిన HIT: The 3rd Case అందరినీ ఆకట్టుకొని బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శైలేష్ కొలను విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.



**నానిని ఎంత వైలెంట్‌గా చూపించాలని దసరా చూసిన తర్వాత అనిపించిందా?**

హిట్ సెకండ్ పార్ట్ లోనే నాని క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో చివర్లో ఒక గ్లింప్స్ లాగా చూపించా. అర్జున్ సర్కార్ ఎలా ఉంటాడో అప్పుడే ఆడియన్స్ కి ఒక అవగాహన వచ్చింది. ఈ తరహా పాత్రకు ఎలాంటి క్యారెక్టరైజేషన్ కావాలో అలా డిజైన్ చేయడం జరిగింది. ఈ సినిమాకి ఒక టార్గెట్ ఆడియన్స్ ఉంటారని ముందు అనుకున్నాం. అయితే అర్జున్ సర్కార్ క్యారెక్టర్ లేడీస్‌కి ఎక్కువగా నచ్చడం మాకు సర్ప్రైజింగ్ గా అనిపించింది అనిపిస్తుంది. మేమైతే ఒక టార్గెట్ ఆడియన్స్ అనుకున్నాము. మా అంచనాలకు దాటి ఆడియన్స్ వస్తున్నారు. ముఖ్యంగా థియే టర్స్‌లోకి ఫ్యామిలీస్ వచ్చేస్తున్నారు. పిల్లల్ని తీసుకురావడం లేదు. అదొక గుడ్ థింగ్. గత రెండు రోజులుగా థియే టర్స్ విజిట్ చేస్తున్నాం. చాలామంది లేడీస్ థియేటర్స్ రావడం గమనించాం. బహుశా నాని గారిని అలాంటి డిఫరెంట్ క్యారెక్టర్జేషన్లో చూడడానికి ఒక ఎక్సైజ్మెంట్ వస్తున్నారు.

**ఇంత వైలెంట్ క్యారెక్టర్ చెప్పినప్పుడు నాని ఫస్ట్ రియాక్షన్ ఏంటి?**

ప్రిమైజ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. కథ బాగా చెప్పగలిగితే అద్భుతంగా ల్యాండ్ అవుతుందని ముందే అనుకున్నాం. ఈ క్యారెక్టర్ మీద నాకు, నానికి దటి నుంచి నమ్మకం వుంది. అది కరెక్ట్ ప్లేస్‌లో ల్యాండ్ అయింది. ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది.

**ఇందులో డార్క్ వెబ్‌ని ఎక్స్‌ప్లోర్ చేశారు కదా.. దాని గురించి ?**

డార్క్ వెబ్ బిగ్ ప్రాబ్లమ్ ఇన్ ఇండియా. చాలా ఇల్లీగల్ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. సైబర్ డిపార్ట్‌మెంట్ దీని మీద వర్క్ చేస్తోంది. ఈ సినిమా కోసం కూడా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు చాలా హెల్ప్ చేశారు. డార్క్ వెబ్ గురించి చాలా ఇన్ఫర్మేషన్ ఇచ్చారు.

**హిట్ 4లో కార్తీని ఎలా చూపించబోతున్నారు ?**

క్యారెక్టర్ ఏంటి అనేది నాకు ఐడియా ఉంది. ఆల్రెడీ సినిమాలో చూపించాం తనకి క్రికెట్ అంటే ఇష్టం బెట్టింగ్స్ వేస్తుంటాడు. ఆ క్యారెక్టర్ కొంచెం రూటెడ్ గా ఉండబోతుంది. క్యారెక్టర్ లో ఫన్ కూడా ఉంటుంది.

**రావురమేష్ గురించి?**

రావురమేష్ చాలా కైండ్. ఆయన హిట్ 2లో చేశారు. ఆ డివిజన్‌కి అయిన హెడ్ కాబట్టి ఆ క్యారెక్టర్ నే చూపించాలి. ఆయన కథ కూడా వినకుండా ఎంత చిన్న క్యారెక్టర్ అయినా వచ్చి చేస్తానని చెప్పారు. అలాగే సముద్రఖని కూడా చిన్న క్యారెక్టర్ అయినప్పటికీ చాలా ఇంపాక్ట్ ఫుల్ గా చేశారు. ఆయన కనిపించిన ప్రతిసారి స్క్రీన్ మీద ఒక ఇంపాక్ట్ ఉంటుంది. ఇందులో కనిపించిన ప్రతి క్యారెక్టర్ ఒక పర్పస్ తో ఉన్నదే.

**సినిమా క్లైమాక్స్ లో కొన్ని క్యామియోస్ ఉన్నాయి కదా.. విశ్వక్ ని చూపిస్తే ఎలా ఉండేది?**

కథలో ఒక క్యారెక్టర్ రావడం ఆర్గానిక్‌గా ఉండాలి. హిట్ 6 లేదా 7లో అందరి హీరోల్ని ఒక ఫ్రేమ్‌లోకి తీసుకురావాలనే ఒక ఇమేజ్ నాకు ఉంది. విశ్వక్ ని ఇంకా బిగ్గర్ కాన్వాస్ లో చూపించాలనే ఆలోచన వుంది.

**చాగంటి వారి వాయిస్ ఎవరి గురించి ?**

చాగంటి వాయిస్ ఓవర్ వాడడం వలన సినిమాకి ఒక ఇంట్రెస్టింగ్ టింజ్ వచ్చింది. నిజంగా క్వైట్ కాంట్రస్ట్ ఇమేజ్ కి ఆ వాయిస్ వాడడం ఒక గూస్ బంప్ మూమెంట్. ఈ సినిమా ఐడియా చాగంటి గారికి చెప్పాను. ఆయనకి నచ్చి ఆ వాయిస్ ఇచ్చారు.

**వెంకటేష్‌తో మరో సినిమా చేసే ఆలోచన ఉందా?**

వెంకటేష్‌తో మరో సినిమా చేసి ఆయనకి ఒక పెద్ద హిట్ ఇవ్వాలనే కోరిక ఉంది. ఆయన నాకు చాలా ఇష్టమైన మనిషి. సినిమా రిలీజ్ అయిన తర్వాత వెంకటేష్ నాతో ప్రతిరోజు ఫోన్లో మాట్లాడేవారు. మా అబ్బాయి ఉంటే వెంకటేష్‌కి ఇష్టం. మా అబ్బాయి వీడియోలు ఫోటోలు వెంకటేష్‌కి సెండ్ చేస్తుంటాను. ఆయన కూడా రిప్లై ఇస్తుంటారు. మా మధ్య సినిమాకి మించిన బాండింగ్ ఏర్పడింది.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044